# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 48 | పేజీలు: 5 | వెల: రూ.4/- | శుక్రవారం 10 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## వచ్చే వారంపాటు కుండపోత వానలు!



హైదరాబాద్, అక్టోబర్ 9 (నమస్తే ఉదయం): వర్షాకాలం ప్రారంభ సీజన్ జూన్, జూలైలో పెద్దగా వర్షాలు లేవని, కానీ ఆగస్టు, సెప్టెంబర్‌లో వరుణుడు ఉగ్రరూపం దాల్చి ఇప్పటికీ జోరుగా వానలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ నుంచి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు తెలంగాణ, ఏపీ మీదుగా ద్రోణి కొనసాగుతుందని.. దీనికి ఉపరితల ఆవర్తనం తోడైందని ప్రకటించింది. అయితే బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం మరింత బలపడి ఈనెల 11నాటికి అల్పపీడనంగా మారే అవకాశం ఉన్నదని వెల్లడించింది. దీంతో వచ్చేవారం మళ్లీ కుండపోత వర్షాలు తప్పవని పేర్కొన్నది.

## బీసీలకు రిజర్వేషన్..
# స్థానిక ఎన్నికలకు బ్రేక్



స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

నోటిఫికేషన్‌పైనా స్టే విధిస్తూ ఆదేశాలు

కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం

రెండురోజుల పాటు హైకోర్టులో సమగ్ర వాదనలు

నోటిఫికేషన్ ఇచ్చాక కోర్టులు జోక్యం చేసుకోరాదన్న ఎజి

హైదరాబాద్, అక్టోబర్ 9 (నమస్తే ఉదయం)

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై హైకోర్టు స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. గురువారం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం.. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనంతరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు బుధవారం పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మసనం.. ప్రభుత్వం తరపు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరపున సమగ్రమైన కౌంటర్‌ను దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత.. రెండు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై స్టే ఇచ్చింది. రిజర్వేషన్ల అంశంపై విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. నాలుగు బీసీ రిజర్వేషన్లపై రెండురోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గురువారమే స్థానిక సంస్థల ఎన్నికల కోసం నోటిఫికేషన్ విలువడింది. నోటిఫికేషన్‌పై సైతం హైకోర్టు స్టే

..మిగతా 2లో



## స్థానిక సంస్థల ఎన్నికల పక్రియ
# నిలిపివేత
### రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 9 (నమస్తే ఉదయం)

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల పక్రియను నిలిపేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు సెప్టెంబర్ 29న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. హై కోర్టు ఉత్తర్వుల మేరకు ఎన్నికల పక్రియ ఆపేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలపై జారీ చేసిన గెజిట్‌ను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు మేరకు సెప్టెంబర్ 29న విడుదల చేసిన ఎన్నికల నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. హైకోర్టు ఆదేశాలు అందిన వెంటనే ఎన్నికల పక్రియను నిలిపివేస్తూ ఎన్నికల కమిషన్ గెజిట్ విడుదల చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి వచ్చిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కూడా తాత్కాలికంగా రద్దు అయ్యింది. ఎన్నికల పక్రియను కొనసాగించాలా లేదా అన్నదానిపై హైకోర్టు తుది ఆదేశాల తర్వాతే నిర్ణయం తీసుకుంటామని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల వేళ ఊపందుకున్న రాజకీయ వాతావరణం కొంత శాంతించింది.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యాన అభివృద్ధి ప్రణాళిక - 2035

హైదరాబాద్, అక్టోబర్ 9 (నమస్తే ఉదయం)



భారత దేశంలోని 29వ రాష్ట్రంగా జూన్ 2, 2014 లో తెలంగాణ ఏర్పడింది. తెలంగాణ రాష్ట్ర భౌగోళిక మరియు వాతావరణ పరిస్థితులు నాణ్యమైన ఉద్యాన ఉత్పత్తులకు అత్యంత అనుకూలమైనవి. 2023 - 24 సంవత్సరంలో ఉద్యాన పంటలు 11.91 లక్షల ఎకరాల విస్తీర్ణంలో 42.58 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించింది. మామిడి, బత్తాయి, నిమ్మ, జామ, దానిమ్మ, టమాటో, వంగ, ఆయిల్ పామ్, మిరప మరియు పసుపు మన రాష్ట్రంలోని ముఖ్యమైన ఉద్యాన పంటలు. రాష్ట్రంలో మొత్తం సాగు విస్తీర్ణంలో ఉద్యాన పంటలు 6 శాతం విస్తీర్ణం మరియు వ్యవసాయ స్థూల విలువలో 30 శాతం వాటా ఉన్నది. 2023-24 వ సంవత్సరంలో మొత్తం ఉద్యాన పంటల విస్తీర్ణంలో సుగంధ ద్రవ్యాలు 36 శాతం, పండ్లు 35 శాతం, తోట పంటలు 19 శాతం, కూరగాయలు 9శాతం ఉన్నాయి. పండ్ల విస్తీర్ణం 2014-15 సంవత్సరంలో 3,77,977 ఎకరాలు ఉండగా 2023-24 లో 4,15,571 ఎకరాలకు పెరిగింది కానీ వృద్ధి రేటు తక్కువగా అనగా 1.67 శాతంగా ఉంది. పండ్ల పంటలు విస్తీర్ణంలో మామిడి 77.73, బత్తాయి 13.95, 2 3.37, 2 3.43 □ □ 0.52 ఉన్నాయి.

2018-19 వరకు కూరగాయల విస్తీర్ణం పెరిగి ఆ తరువాత బాగా తగ్గిపోయింది. కూరగాయల విస్తీర్ణం వృద్ధిరేటు గత దశాబ్దంలో (2014-15 □ 2023-24) నిలకడగా కూడా లేదు. అన్ని కూరగాయల పంటలు ఈ ధోరణినే అనుసరించాయి. మొత్తం కూరగాయల విస్తీర్ణంలో టమాటో 26.55, □ 4.79, 62 9.39, □□□ 4.88, 2 8.50, కూరగాయలు 9.18 శాతంలో ఉన్నాయి. తోట పంటల విస్తీర్ణం 2022-23 నుండి పెరిగి అదే ధోరణి కొనసాగుతుంది. తెలంగాణ ప్రభుత్వం వారు ఇచ్చిన ప్రోత్సాహకాలను వినియోగించుకుని రైతులు ఆయిల్ పామ్ ఎక్కువగా పండించడమే ఇందుకు కారణం. తెలంగాణ లో పండే ఉద్యాన పంటల విలువ 2011-12 నుండి తగ్గడం ఆందోళనకరం. అంతేకాక తెలంగాణ భారతదేశంలోని ఉద్యాన పంటల విలువలో 2 శాతం మాత్రమే అందిస్తుంది. కావున ఈ విలువను పెంచడానికి కావలసిన ప్రణాళిక రూపొందించి అమలు పరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. తెలంగాణలోని మొత్తం ఉద్యాన పంటల ఉత్పత్తి విలువలో 75 శాతం పండ్లు కూరగాయలే కలిగి ఉన్నాయి. 2021-22 సంవత్సరంలో తెలంగాణలో ఉద్యాన పంటలు మొత్తం సాగు విస్తీర్ణంలో 7 శాతం మాత్రమే ఉన్నాయి. మొత్తం సాగు విస్తీర్ణంలో మన పక్క రాష్ట్రాలైన తమిళనాడు 18.96, □□□ 18.60, 55 20.36 □ 6 71.06 శాతం ఉద్యాన పంటలు పండిస్తున్నారు. తెలంగాణలోని వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని పెంచడానికి చాలా అవకాశాలు ఉన్నాయి.

తెలంగాణ, భారత దేశంలోని పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, ఔషధ పంటలు, పూలు, తోట పంటలు మొత్తం ఉద్యాన పంటల ఉత్పత్తిలో 1.65, 0.52, 0.49, 1.70, 0.001, 7.46 □ 1.11 అందిస్తుంది. 2023-24 సంవత్సరంలో తెలంగాణ, పసుపు, అల్లం, మిరప, బెండ ఉత్పాదకతలో ముందున్నా మామిడి, జామ, ఉల్లి, టమాటో ఉత్పాదకతలో వెనుకబడింది. కావున ఈ పంటల ఉత్పాదకతలు పెంచడానికి కృషి చేయవలసిన అవసరం ఉంది.

రానున్న 5 - 10 సంవత్సరాలకు పై పరిస్థితులు , ఉద్యాన పంటల ప్రాముఖ్యత దృష్ట్యా, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం 2030 మరియు 2035 సంవత్సరాలకు

..మిగతా 2లో

## బస్ భవన్ వద్ద బిఆర్‌ఎస్ ఆందోళన

సర్కార్ నడవట్లేదు.. సర్కస్ నడుపుతున్నారు

బస్‌ఛార్జీల పెంపుతో కుటుంబాలపై భారం

మహిళలకు ఉచితబస్సు.. మగాళ్లపై ఛార్జీల భారం

ఎండి నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన కెటిఆర్



2

## కొన్ని పార్టీలు ఎస్‌ఐఆర్‌కు
# సహకరించడం లేదు
### ఈసీ కీలక వ్యాఖ్యలు




2



## మహిళా ఉద్యోగులకు
# నెలసరి సెలవు
### కర్ణాటక కీలక నిర్ణయం




# తెలంగాణ రాష్ట్ర ఉద్యాన అభివృద్ధి ప్రణాళిక - 2035

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ లోని ఉద్యాన పంటల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక తయారు చేసింది. దీని కొరకై వివిధ పంటలలో ప్రస్తుతం ఉన్న ఉత్పత్తి, 2030 మరియు 2035 లో జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకొని అంచనా వేసింది. ఈ ప్రణాళిక తయారు చేయడంలో భారత వ్యవసాయ మండలి, ఉద్యాన విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలు ఈ రంగంలోని పూర్వ ఉపకులపతులు, నిష్ణాతులు, ఉద్యాన శాఖ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, విత్తన ధ్రువీకరణ అధికారులు, రైతు సంఘాలు, ఉద్యాన పరిశ్రమ, రైతు

ఉత్పత్తి దారు సంఘాలు, ప్రభుత్వే తర సంస్థల ప్రతినిధుల యొక్క సలహాలు, సూచనలు తీసుకొవడం జరిగింది. 2025, 2030 □ 2035 □□ 23.18. 23.56, 23.74 లక్షల టన్నుల పండ్ల ఆవశ్యకత, ప్రస్తుత ఉత్పత్తిని బట్టి 4.53, 4.91, 5.09 లక్షల టన్నుల లోటు ఉంటుందని అంచనా వేయబడింది. ఈ అంచనాలు అప్పటి జనాభా అవసరాలను, భారత వైద్య మండలి సిఫార్సుల మేర మనిషికి 100 గ్రాముల ప్రతిరోజు ఆవశ్యకత, 30 శాతం ఎగుమతి అవసరం, 5 శాతం విలువ జోడింపు అవసరం, 30 శాతం పంట కోత అనంతర పంట నష్టాలను పరిగణలోకి తీసుకొని తయారు చేయబడినవి.

2025, 2030, 2035 5 81.49, 82.83 , 83.47 లక్షల టన్నుల అవసరం ఉంది. ఈ అంచనా అప్పటి జనాభా, భారత వైద్య మండలి సిఫార్సుల మేర ప్రతి మనిషికి రోజుకి 400 గ్రాముల ఆవశ్యకత. 5 శాతం ఎగుమతి, 10 శాతం విలువ జోడింపు అవసరాలు, 30శాతం కోత అనంతర నష్టాలను పరిగణలోకి తీసుకోవడం జరిగింది. అలాగే ప్రస్తుత ఉత్పత్తిని బట్టి 2025, 2030 మరియు 2035 సంవత్సరాలలో 70.32, 71.65, 72.29 లక్షల టన్నుల లోటుగా అంచనా వేయబడింది.

ప్రస్తుత ఉద్యాన పంటల సాగులో పరిమితులు

ఉత్పత్తిలో పరిమితులు: అధిక సాగు ఖర్చులు, గిట్టుబాటు కాకపోవడం,

నాణ్యమైన నారు , విత్తనం సకాలంలో దొరకకపోవడం, జీవ మరియు భౌతిక ఒత్తిళ్ళు, కీలకమైన దశల్లో కూలీల కొరత, నైపుణ్యమైన కూలీల కొరత, అధిక కూలీ రేట్లు, సరియైన యంత్రాలు సకాలంలో దొరకకపోవడం, పంట భీమా, రుణాలు విడుదల చేయడంలో జాప్యం, ఆదాయంలో స్థిరత్వం లేకపోవడం, వ్యవసాయ, ఉద్యాన, పశువుల జోడింపు లేకపోవడం.

మార్కెటింగ్ పరిమితులు: సరైన మౌలిక వసతులు గ్రామాలలో లేకపోవడం, అధిక రవాణా ఖర్చులు, ధరలలో హెచ్చుతగ్గులు, మధ్యవర్తుల పై ఆధారపడటం, గ్రేడింగ్ పై అవగాహన లేకపోవడం, శీతల గిడ్డంగులు లేకపోవడం, సరైన విలువ జోడింపు, ప్రాసెసింగ్ వసతులు లేకపోవడం.

ప్రతి ఎకరానికి తక్కువ రాబడి

మారుతున్న వాతారవణ పరిస్థితుల్లో సహజ వనరులైన నేల, నీరు, జీవ వైవిద్యాన్ని సరిగ్గా నిర్వహించకపోవడం

పైన చెప్పబడిన సాగు పరిమితులను దృష్టిలో పెట్టుకొని, వివిధ పంటలకు కార్యాచరణ వ్యూహాలను రూపొందించడమైనది. పండ్లు , కూరగాయల గిరాకీ అంచనాలను చేరుకోవడానికి రాష్ట్రంలో ముందుగా ప్రాధాన్యత పరంగా వివిధ ఉద్యాన పంటల విస్తీర్ణం పెంచవలసిన అవసరం ఉంది. విస్తీర్ణం పెంచడంతో పాటు ప్రస్తుత విస్తీర్ణంలో అధిక దిగుబడులను ఇచ్చే రకాలు, యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల ఖర్చు తగ్గి దిగుబడి పెరిగి లాభం కూడా పెరుగుతుంది. వనరులను బట్టి వైవిద్య పంటలను సాగు చేయడం, పాడి పశువులను ఉద్యాన పంటలకు జోడించడం వల్ల ఎకరానికి అధిక లాభాలు పొందవచ్చు.అధిక దిగుబడి రకాల రూపకల్పన, వివిధ ప్రాంతాలకు అనుగుణమైన యాజమాన్య పద్ధతులు, వాతావరణానికి అనుగుణంగా సాగు, కోత అనంతరం పంట నిర్వహణ, విలువ జోడింపులపై పరిశోధన ఉధృతం చేయవలసిన అవసరం ఉంది.

## కొన్ని పార్టీలు ఎస్ఐఆర్‌కు సహకరించడం లేదు

న్యూఢిల్లీ, అక్టోబర్ 9 (నమస్తే ఉదయం)

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అంశంపై సుప్రీం కోర్టులో గురువారం కూడా విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం కీలక వ్యాఖ్యలు చేసింది. కొన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు ఈసీ ప్రయత్నాలకు సహకరించకుండా.. తప్పుడు కథనాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని తెలిపింది. బిహార్‌లో ఎస్ఐఆర్‌పై దాఖలైన పలు పిటిషన్లపై గురువారం వాదనలు కొనసాగాయి. అంతకుముందు ప్రతిపాదిత జాబితాలో పేరు ఉండి, తుది జాబితాలో తొలగించిన 3.36లక్షల ఓటర్ల వివరాలను అందజేయాలని సుప్రీం పేర్కొంది. వీటిని పరిశీలించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీల ధర్మాసనం.. ఈ అంశం గందరగోళంగా ఉందని, వీరికి అప్పీలు చేసుకునే అవకాశం కల్పించాలని స్పష్టం చేసింది. ఇందుకోసం పారా లీగల్ వాలంటీర్లను అందుబాటులో ఉంచాలని బిహార్ లీగల్ సర్వీసెస్ ఛైర్‌పర్సన్‌ను ఆదేశించింది.

### మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవు.. కర్ణాటక కీలక నిర్ణయం

బిహార్ ఎస్ఐఆర్‌కు సంబంధించి పలువురు పిటిషనర్లు వాదనలు వినిపించారు. దాదాపు 10శాతం ఓటర్లు తమ హక్కును కోల్పోయారని సామాజిక వేత్త యోగేంద్ర యాదవ్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. భారీ సంఖ్యలో కొత్త ఓటర్లు చేరగా.. వారి నుంచి నిర్దేశిత ధ్రువీకరణ పత్రాల్లో ఒక్కటి కూడా తీసుకోలేదని ఆరోపించారు. వీటికితోడు లక్షలాది మహిళా ఓటర్ల పేర్లు గల్లంతయ్యాయని, లక్షల కుటుంబాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉండటం కూడా పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం.. ఎన్నికల సంఘాన్ని ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. ఎస్ఐఆర్‌ను దేశవ్యాప్తంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారని, బిహార్ అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుంటారని, ఇప్పటికైనా మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తారని ఆశాభావం వ్యక్తం చేసింది. అధికారులకు వాళ్లు ఏం చేస్తున్నారో అనే విషయం తెలుసునని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. తదుపరి విచారణను అక్టోబర్ 16కు వాయిదా వేసింది.

## మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవు

హైదరాబాద్, అక్టోబర్ 9 (నమస్తే ఉదయం)

మహిళా ఉద్యోగుల విషయంలో కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నెలకు ఒక రోజు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగినులతో పాటు వస్త్రపరిశ్రమ, బహుళజాతి సంస్థలు, ఐటీ కంపెనీలు, ఇతర ప్రైవేటు పరిశ్రమల్లో పనిచేసే వారికి ఈ సెలవు వర్తించనుందని ప్రభుత్వం వెల్లడించింది."శ్రామిక మహిళల ఆరోగ్యం, శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నాం. నెలసరి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు మహిళలకు మానసిక, శారీరక సౌకర్యం అందించాలన్నదే మా ఉద్దేశం. ఈ నిర్ణయం ఉద్యోగినులకు ఎంతగానో ఉపకరించనుంది. ఈ విధానాన్ని ఇతర రాష్ట్రాలు విజయవంతంగా అమలు చేస్తున్నాయి. అందుకే ఇక్కడా ఆ సెలవును ఇవ్వాలనుకున్నాం" అని క్యాబినెట్ సమావేశం అనంతరం న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని మహిళా హక్కుల కార్యకర్త బృందా అడిగె స్వాగతించారు. మహిళల భాగస్వామ్యాన్ని పెంచడానికి ఇలాంటి నిర్ణయాలు దోహదం చేస్తాయని హర్షం వ్యక్తంచేశారు. అయితే అసంఘటిత రంగంలో సవాళ్లను పరిష్కరించాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. ఇప్పటికే బిహార్, ఒడిశా, కేరళ, సిక్కిం రాష్ట్రాలు ఈ నెలసరి సెలవును అమలు చేస్తున్నాయి. అలాగే జొమాటో, స్విగ్గీ, ఎల్ అండ్ టీ, గోజూప్ వంటి సంస్థలు వేతనంతో కూడిన ఈ సెలవును ఇస్తున్నాయి.

## బస్ భవన్ వద్ద బిఆర్ఎస్ ఆందోళన

హైదరాబాద్, అక్టోబర్ 9 (నమస్తే ఉదయం)

రాష్ట్రంలో సర్కారు నడపట్లేదు.. సర్కస్ నడుపుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. బస్ భవన్ వద్ద నిరసనలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉదయం మా పార్టీ నేతలను గృహ నిర్బంధం చేశారు.. తర్వాత వెళ్లవచ్చన్నారు. ఇక్కడికి వచ్చాక మళ్లీ అరెస్టు చేస్తున్నారు. ఏం చేస్తున్నారో అర్థం కావట్లేదు. ఉచిత బస్సు పథకం పెట్టి ఆర్టీసీని నష్టాల్లోకి నెట్టారు. ఆ నష్టాలను భరించాల్సింది ప్రభుత్వమే. మహిళలకు ఉచిత బస్సు కల్పించి.. పురుషులకు రెట్టింపు వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో కుటుంబంపై టికెట్ ధరల భారం పెరిగింది. ఆర్టీసీ బస్సు పాసుల ధరలు 25 శాతం పెంచారు. మెట్రో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీని తరిమేశారు. మెట్రో, ఆర్టీసీ లేకుండా మొత్తం ప్రైవేటుపరం చేసే కుట్ర జరుగుతోందని కేటీఆర్ అన్నారు. అనంతరం బస్ భవన్‌లో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి భారత రాష్ట్ర సమితి నేతలు వినతిపత్రం అందజేశారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు తదితరులు వెళ్లారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు గులాబీ నేతలను గృహనిర్బంధం చేసారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే వివేకానంద గౌడ్, శంభీర్ పూర్ రాజు, సాయిబాబా తదితరులను కూడా గృహనిర్బంధం చేశారు. ఇక మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని చలో బస్ బవన్ కార్యక్రమానికి బయలుదేరుతున్న సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు అడ్డుకొని గృహనిర్బంధం చేశారు. అంతేకాకుండా... బీఆర్ఎస్ బస్ భవన్ పిలుపు నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బస్ భవన్ వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.



## 42శాతం రిజర్వేషన్ల కోసం గట్టిగా యత్నించాం

### హైకోర్టు తీర్పు పరిశీలించాక తదుపరి కార్యారణ

### బిఆర్ఎస్, బిజెపిలవి రాజకీయ విమర్శలు

### మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్న వేళ, హైకోర్టు స్టేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైకోర్టు తీర్పుపై స్పందించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీ అందిన తర్వాత పూర్తి అవగాహన చేసుకుని తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. హైకోర్టు 2025 సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు జరపాలని స్పష్టంగా చెప్పింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మేము గట్టి ప్రయత్నం చేశాం. కానీ, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్ పరిమితిని 50 శాతం కట్‌ఆఫ్ చేసి చట్టం చేసింది. ఆ సమయంలో వారు ఓబీసీ రిజర్వేషన్‌పై ఎలాంటి కసరత్తు చేయలేదని భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు మాపై నిందలు వేస్తున్నాయి. కానీ ప్రజలు అమాయకులు కాదు, బీసీ సంఘాల నాయకులు అంతకంటే అమాయకులు కాదు. ఎంపిరికల్ డాటా లేకుండా రిజర్వేషన్ ఇవ్వలేమని కోర్టు అప్పటికే చెప్పింది. అందుకే మేము శాస్త్రీయంగా సిపెక్ సర్వే నిర్వహించాం. దానిని బిల్లు రూపంలోకి తెచ్చాం. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తపడ్డాం అని స్పష్టం చేశారు. మేము అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును ఆపింది ఎవరు? బీజేపీ ప్రభుత్వం కదా? వాళ్లే బీసీలకు న్యాయం అడ్డుకుంటున్నారు. బీఆర్ఎస్ 50 శాతం స్లాబ్ దాటకుండా చట్టం చేసిందంటే అదే నిరూపణ. బీసీల నోటికాడి ముద్దను రెండు పార్టీలు లాక్కున్నాయని భట్టి విమర్శించారు.

గవర్నర్ బిల్లును మూడు నెలలు ఆపి ఉంచినా, నిర్ణయం తీసుకోకపోతే అది చట్టంగా మారినట్టే. అందుకే మేము జీఓ 9 జారీ చేశాం. సర్వేలో పాల్గొనని పార్టీలు ఇవాళ మాపై విమర్శలు చేస్తూ తగుదనమా అంటున్నాయి. మిమ్మల్ని ప్రజలు క్షమించరు. న్యాయస్థానాల్లో, రాజకీయంగా కూడా 42 శాతం రిజర్వేషన్ కోసం మా పోరాటం కొనసాగుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

మేము బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నాలు చేసినప్పుడు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎక్కడ ఉండేవి? అప్పట్లో మాతో రాలేదు, ఇప్పుడు రండి అంటున్నారని అంటూ ఆయన ఎద్దేవా చేశారు.




## బీసీలకు రిజర్వేషన్.. స్థానిక ఎన్నికలకు బ్రేక్

మొదటి పేజీ తరువాయి...

విధించింది. దాంతో ఎన్నికల పక్రియ నిలిచిపోనున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 9ని జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ బుట్టెంబారి మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఆర్ కృష్ణయ్య, వీ హన్మంతరావుతో పాటు పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. ఆయా అన్ని పిటిషన్లను సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ ప్రారంభించింది. తాజాగా రిజర్వేషన్ల అంశంపై గురువారం సైతం వాదనలు కొనసాగాయి. ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడిందని కోర్టుకు చెప్పారు. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారని.. అది తప్పని ఏజీ చెప్పారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పత్రులను ఏజీ ధర్మాసనం ఎదుట ఉంచారు. నోటిఫికేషన్ వచ్చాక న్యాయస్థానాల జోక్యం ఉండదని.. నోటిఫికేషన్ వచ్చాక జోక్యం చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. అయితే, రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని పిటిషనర్లు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండువారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లు, ప్రభుత్వానికి నాలుగు వారాలు సమయం ఇచ్చింది. మళ్లీ నాలుగు వారాల తర్వాత రిజర్వేషన్ల అంశంపై విచారణ జరుగనున్నది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి.ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.

## కొత్త శిఖరాలకు భారత్-యూకే సహకారం

### ప్రధాని మోడీ ఆశాభావం

### ముంబైలో ఇండియా-యూకే సీఈవో ఫోరమ్

ముంబై, అక్టోబర్ 9 (విశాల తెలంగాణ)

భారత్-యూకే సహకారం కొత్త శిఖరాలకు తీసుకెళ్లబోతున్నాయని ప్రధాని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. ముంబైలో ఇండియా-యూకే సీఈవో ఫోరమ్‌లో ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడారు. "అణు విద్యుత్ రంగాన్ని ప్రైవేట్ రంగానికి తెరుస్తున్నామని ప్రకటించడానికి సంతోషంగా ఉన్నాను. ఇవన్నీ భారతదేశం-యూకే సహకారాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి ఉపయోగపడతాయి. ఈ అభివృద్ధి ప్రయాణంలో భారతదేశంలో చేరాలని నేను మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను." అని మోడీ వ్యాఖ్యానించారు. ఇరు దేశాల మధ్య సుమారు 56 బిలియన్ల వాణిజ్యం కుదిరింది. 2030 నాటికి రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే లక్ష్యాన్ని అనుకున్నదానికంటే ముందుగానే సాధించగలమన్న నమ్మకం ఉందని మోడీ అన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి తమకు ప్రాధాన్యత అని తెలిపారు. 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక శక్తి లక్ష్యం వైపు వేగంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. భారతదేశం-యూకే కలిసి ప్రపంచ ప్రమాణాలను నిర్దేశిస్తాయని పేర్కొన్నారు. "నేడు భారత ఆర్థిక వ్యవస్థలో విస్తృతమైన సంస్కరణలు జరుగుతున్నాయి.



సమ్మతిని తగ్గిస్తూనే వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడంపై బలమైన దృష్టి ఉంది. ఇటీవల జీఎస్టి సంస్కరణను ప్రకటించాము. ఇది మధ్యతరగతి, ఎంఎస్ఎంఇల వృద్ధి కథకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. అందరికీ అవకాశాలను కూడా విస్తరిస్తుంది." అని మోడీ తెలిపారు. భారతదేశంలో తొమ్మిది యూకే విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లను ప్రారంభిస్తున్నాయని.. ఇది కూడా ధైర్యాన్నిస్తుంది. భవిష్యత్తులో విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య భాగస్వామ్యం ఆర్థిక వ్యవస్థకు అతిపెద్ద శక్తిగా మారుతుంది. నేడు టెలికాం, ఏఐ, బయోటెక్, క్వాంటం, సెమీకండక్టర్లు, సైబర్, అంతరిక్షం వంటి రంగాలలో సహకారం కోసం లెక్కలేనన్ని కొత్త అవకాశాలు ఉద్భవిస్తున్నాయి. రక్షణలో సహ-రూపకల్పన, సహ-ఉత్పత్తి వైపు కూడా కదులుతున్నాము. ఈ అవకాశాలన్నింటినీ కాంక్రీట్ సహకారాలుగా మార్చడానికి మన ప్రయత్నాలను వేగవంతం చేయాల్సిన సమయం ఇది" అని మోడీ చెప్పుకొచ్చారు.

## అన్ని పరిస్థితులను ఎదుర్కొంటూ వెళుతున్నాం

### నామినేషన్లకు పూర్తి సమయం కేటాయించాలి

### న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీభవన్‌లో కమిటీ

### పిసిసి చీఫ్ తదితరులతో సిఎం రేవంత్

హైదరాబాద్, అక్టోబర్ 9 (నమస్తే ఉదయం)

స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకు వెళ్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీ నేతలతో నిర్వహించిన భేటీలో ఆయన మాట్లాడారు. ఇన్‌ఛార్జి మంత్రులు.. ముఖ్య నేతలతో చర్చించి అభ్యర్థులను ఖరారు చేయాలి. నామినేషన్ల పక్రియకు పూర్తిస్థాయిలో సమయం కేటాయించాలి. నామినేషన్ల దరఖాస్తు నమూనా పత్రం క్షేత్రస్థాయికి పంపాలి. రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ఖరారు చేయాలి. వారికి బీ ఫారం ఇవ్వాలి.. నో డ్యూ పత్రాలు ఇప్పించాలి. న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీ భవన్‌లో



సమన్వయ కమిటీ ఉండాలి. టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి. ఎన్నికల పక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా చూడాలి. ఎంపీపీలు, జడ్పీ ఛైర్మన్ పదవుల ఎంపికను పీసీసీ నిర్ణయిస్తుంది. పీసీసీ నిర్ణయించే వరకు రాజకీయ ప్రకటనలు చేయవద్దు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసుపై పీసీసీ చీఫ్ పర్యవేక్షించాలి. ఉన్నత న్యాయస్థానం తీర్పు తర్వాత తదుపరి కార్యాచరణపై రాత్రి మరో భేటీ నిర్వహిస్తాం. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఎన్నికల పక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ నేతలతో పీసీసీ ఛీఫ్ మహేష్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. స్థానిక ఎన్నికలు, నామినేషన్ పక్రియపై పార్టీ నేతలకు దిశానిర్దేశర చేసిన పీసీసీ ఛీఫ్. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని నేతలను ఉద్దేశించి మాట్లాడారు. నేటి నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి విడత నామినేషన్ల పక్రియ ప్రారంభమైందన్నారు. వివిధ జిల్లాలకు సంబంధించిన ఇంచార్జి మంత్రులు ముఖ్య నాయకులతో సమావేశమై రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులన్ను ÷నైల్ చేయాలని సూచించారు. పూర్తిస్థాయిలో సమయం కేటాయించి నామినేషన్ల పక్రియకు సమయం కేటాయించాలన్నారు. పీసీసీ లీగల్ టీమ్ నుంచి నామినేషన్ అప్లికేషన్‌కు సంబంధించి మోడల్ ఫార్మాట్ క్షేత్రస్థాయికి పంపించాలని సూచించారు.

# విద్యార్థులు సెల్ ఫోన్, రిల్స్‌కు దూరంగా ఉండాలి

**జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్**

**ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా**

**తరిగొప్పులలో బాలికల హక్కులు, పోక్సో చట్టాల పైన అవగాహన సదస్స**

**18 సంవత్సరాల లోపు బాలికలు చాలా జాగ్రత్తగా ఉండాలి**

**చట్టం దృష్టిలో అందరూ సమానులే పోలీసులైన సామాన్య ప్రజలైన**

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09 (నమస్తే ఉదయం):**

జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ జిల్లా లోని తరిగొప్పుల మండల కేంద్రం లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అక్టోబర్ 10 న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురువారం ఆరోగ్య సమస్యల పైన అవగాహన సదస్సు



ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తరిగొప్పుల కస్తూర్బా పాఠశాలలోఅవగాహన సదస్సు నిర్వహిస్తున్న జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ విక్రమ్

నిర్వహించారు. బాలికల హక్కులు , పోక్సో చట్టాల పైన అవగాహన కల్పించారు. ఆరోగ్య సమస్యలు రాకుండా ఉ ండటానికి రోజు పౌష్టికరమైన ఆహారం తినాలి, ఆటలు ఆడాలి, చదువు పై శ్రద్ధ చూపాలి, త్వరగా పడుకోవాలి, ఉ దయాన్నే లేచి వ్యాయామం చేయాలి, సెల్ఫోన్ కు మరియు రీల్స్ కి దూరంగా ఉండాలన్నారు. అలాగే పోక్సో చట్టం పై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల లోపల ఉన్న బాలికలు చాలా జాగ్రత్తగా ఉండాలి అన్నారు ఒకవేళ ఏదైనా సంఘటన జరిగితే వెంటనే పెద్ద వాళ్లకు గాని స్కూలు ఉ పాధ్యాయులకు గాని తెలియజేయాలన్నారు. ఒకవేళ పెద్దవాళ్లు ఆ సమస్యను పోలీసు వారి దృష్టికి గాని చట్టం దృష్టికి గాని తీసుకొని రాని యెడల వారికి కూడా శిక్ష తప్పదన్నారు.. పోలీసు వారు ఒకవేళ కేసు నమోదు చేయకపోయినా దానిపైన ఎటువంటి చర్య తీసుకోకపోయినా చట్టం ప్రకారము అందరూ సమానులే కనుక వారికి కూడా శిక్ష తప్పదన్నారు. సమాచారము అందించిన వారి పేర్లను రహస్యంగా ఉంచబడుతయాని పేరు కూడా చెప్పవలసిన అవసరం లేదన్నారు. భరోసా సెంటర్ నుండి వచ్చిన కోఆర్డినేటర్ బి.సుధా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులకు వివరించారు. నర్మెట సిఐ ఎం. అబ్బయ్య మాట్లాడుతూ సైబర్ నేరాల గురించి వివరించారు. అవసరం వచ్చినప్పుడు 1930 కి డైల్ చేయమన్నారు. తరిగొప్పుల ఎస్ఐ శ్రీదేవి మాట్లాడుతూ మగవారి తో, పరిచయం ఉన్న వారితో కూడా అయినా జాగ్రత్తగా ఉండాలన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ తో పాటు మండల విద్యాశాఖ అధికారిణి (ఎంఈఓ) ఎన్.జానకి, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ బి.సునీత, నర్మెట సిఐ ఎం.అబ్బయ్య, ఎస్ఐ జి.శ్రీదేవి , భరోసా సెంటర్ కోఆర్డినేటర్ బి.సుధ,లీగల్ అడ్వైజర్ జి.దయామని, ఏఎన్ఎం వై.మణమ్మ , పిఎల్వి పి.జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వివేక్ మృతికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలి

**బాధిత కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేసియా చెల్లించాలి**

**వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి**

**టీజీపీఏ రాష్ట్ర కమిటీ మెంబర్ కొంగరి నర్సయ్య**



జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09(నమస్తే ఉదయం): సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెల గడ్డలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలురుల పాఠశాల, కళాశాల లో 8వ తరగతి చదువుతున్న సనాదుల వివేక్ దసరా సెలవు ల అనంతరం అక్టోబర్ 6న పాఠశాలకు వెళ్లిన మరుసటి రోజున ఉదయం మరణించినట్లు పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా తెలపడం దీంతో తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగిపోయారన్నారు. వివేక మృతి పట్ల తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ తరపున రాష్ట్ర కమిటీ సభ్యుడు కొంగరి నర్సయ్య ఆ కుటుంబానికి సంతాపం తెలుపుతున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కొంగర నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ గురుకుల పాఠశాలను పట్టించుకోవడంలేదని, సాంఘిక సంక్షేమ పాఠశాలలో మౌలిక వసతులు, కనీసమైనటువంటి భద్రత చర్యలు, లేకపోవడం వలన వివేక్ మృతి చెందినట్లు తెలిపారు. విద్యార్థి వివేక్ మృతికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, బాధిత కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేసియా వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




వేగంగా ఆర్టిఐ దరఖాస్తులను పరిష్కరించినందుకుగాను గవర్నర్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న జిల్లా కలెక్టర్

# ఆర్టిఐ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించినందుకు జనగామ జిల్లాకు అవార్డు

**రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ శర్మ చేతులమీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్**

జనగామ ప్రతినిధి, అక్టోబర్ 09(నమస్తే ఉదయం): సమాచార హక్కు చట్టం వారోత్సవాలు గురువారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఘనంగా జరిగాయి.ఈ నేపథ్యంలో.. బెస్ట్ పెర్ఫార్మెన్స్ డిస్ట్రిక్ట్, బెస్ట్ పిఐఓ, బెస్ట్ డిపార్ట్మెంట్ ఇన్ డిస్పోజల్ ఆఫ్ ఆర్టిఐ కేసెస్ మొదలగు ఏడు విభాగాల్లో పురస్కారాలను ప్రధానం చేశారు. ఈ క్రమం లో. రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ శర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అవార్డు ను అందుకున్నారు.ఆర్టిఐ దరఖాస్తు లను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ... పెండింగ్ లేకుండ వ్యవహారిస్తున్నందుకు గాను బెస్ట్ పెర్ఫార్మింగ్ డిస్ట్రిక్ట్ గా జనగాం జిల్లా ఎంపీక అయిన సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ అవార్డు ను తీసుకున్నారు.జనగాం జిల్లా కి వివిధ అంశాల్లో అనేక అవార్డులు వస్తున్నందుకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దిశా నిర్దేశంతో వివిధ శాఖల అధికారులు గా పని చేయడం గర్వంగా ఉందని అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కి శుభాకాంక్షలు తెలిపారు.ఎప్పటికప్పుడు ఆర్టిఐ దరఖాస్తు లను త్వరగా పరిష్కరించాలని, పౌరులు అడిగిన సమాచారాన్ని గడువు లోపల ఇస్తున్నారా,లేదా అని కలెక్టర్ రివ్యూ చేసేవారని.ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.




గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నుండి అవార్డు అందుకుంటున్న జలమండలి ఎండి అశోక్ రెడ్డి

# జలమండలికి ఉత్తమ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ అవార్డు

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 9 (నమస్తే ఉదయం) జలమండలికి అవార్డుల పరంపర కొనసాగుతోంది. ఇప్పటికే వరల్డ్ వాటర్ అవార్డు, ఉత్తమ ఎస్టీపీ, ఉత్తమ యాజమాన్య అవార్డ్ లాంటి వాటిని గెలుచుకోగా.. తాజాగా మరొక అవార్డును తన ఖాతాలో వేసుకుంది. తమ సంస్థలో ఆర్టిఐ కేసుల్లో ఉత్తమంగా పనిచేసిన గానూ తెలంగాణ సమాచార కమిషన్ ఉ త్తమ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ పురస్కారాన్ని ప్రకటించింది. ఈ అవార్డును జలమండలి ఎండీ అశోక్ రెడ్డి రవీంద్ర భారతిలో గౌరవ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా గురువారం అందుకున్నారు. ఈ అవార్డు ప్రదాన కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ఉన్నతాధికారులు, ఉగ్యోగులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బిజెపి, బిఆర్ఎస్

**రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరం హైకోర్టు తీర్పుతో నిరాశ చెందాం.**

**జనగామ పట్టణ బీసీ సంక్షేమ శాఖ అధ్యక్షుడు, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్**



జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09(నమస్తే ఉదయం): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీ లు,రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరం హైకోర్టు తీర్పుతో నిరాశ చెందాంమని జనగామ పట్టణ బీసీ సంక్షేమ శాఖ అధ్యక్షుడు, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిజయ మల్లేష్ గురువారం మీడియా మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసిందని, కేంద్రం సహకరించకపోయినా, గవర్నర్ పట్టించుకోకపోయినా, ప్రతిపక్షాలు కలిసి రాకపోయినా సీఎం ఒంటరి పోరాటం చేశారన్నారు. సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పద్ధతి ప్రకారం రిజర్వేషన్లు కల్పించిన, కులగణన చేయడంతో పాటు డెడికేటెడ్ కమిషన్ వేసి బీసీల లెక్క తేల్చారు. బీసీ నోటికాడి బువ్వ అందకుండా పోయిందని. అయినా మేం నిరాశ చెందం.. పోరాటం కొనసాగుతుందన్నారు.. మా ప్రభుత్వం న్యాయపోరాటాన్ని కొనసాగిస్తుందని తప్పకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి పెడతాంమన్నారు.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సహకరించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఇప్పటికైనా బీసీ ల ఆవేదనను అర్థం చేసుకోవాలన్నారు. బీసీ లు ఎవరూ అధైర్యపడొద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తప్పని సరిగా రిజర్వేషన్లు సాధించుకుందాంమన్నారు.



# రోడ్డుపై గుంతలు పూడ్చి వేయించిన గద్వాల పోలీసులు

కేటిదొడ్డి, అక్టోబర్ 9(నమస్తే ఉదయం)సంవత్సరం కాలం నుంచి కేటిదొడ్డి మండలం మైలగడ్డ సమీపంలో ఉన్న జాతీయ రహదారిపై గుంతలు ఏర్పడి.. వర్షాలు కురిసినప్పుడు నీరు చేరడంతో రోజు పోయి వచ్చే వాహనాలకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉండేది. సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఈ విషయమై గతంలో అనేక కథనాలు ప్రచురితం కావడంతో కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు స్పందించారు. రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారిన రోడ్డును గురువారం గద్వాల్ సీఐ టి.శ్రీను, కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆర్అండ్‌బీ రోడ్డుపై ఉన్న గుంతలను ట్రాక్టర్ ల ద్వారా మట్టిని తెప్పించి గుంతలను పూడ్చి వేయించారు. దీంతో వాహనాదారులకు రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యవంతంగా మారింది. పోలీసులు గుంతలను పూడ్చి వేయడం పట్ల ప్రయాణికులు, వాహనదారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# జల్‌పల్లిలో ద్విచక్ర వాహన షోరూమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

జల్ పల్లి, అక్టోబర్ 9 (నమస్తే ఉదయం) జల్ పల్లి మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన ద్విచక్ర వాహన షో రూమ్ ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ టి ప్రేమ్ దాస్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ జహంగీర్, నాయకులు ప్రేమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఊహించినదే జరిగింది నకిలీ జీఓతో సర్కార్ ఫెయిల్యూర్

**42% బీసీ రిజర్వేషన్లపై రేవంత్ డ్రామా బట్టబయలు**

**ప్రభుత్వ చేతగాని తనం వల్ల అయోమయంలో బీసీలు**

**స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుటలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మరోసారి నిరూపితం అయింది**

**బిజెపి కేటిదొడ్డి మండల అధ్యక్షులు శ్రీపాదరెడ్డి ఆగ్రహం**



గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 9(నమస్తే ఉదయం) స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుటలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని హైకోర్టు స్టే విధించడం ద్వారా మరోసారి నిరూపితం అయిందని బిజెపి కేటిదొడ్డి మండల అధ్యక్షులు శ్రీపాదరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరాబాదరాగా చెల్లని జీవో తెచ్చి తామేదో బీసీ సామాజికవర్గాన్ని ఉద్ధరిస్తున్నట్టు షో చేసి చట్టం ముందు బోర్లా పడిందని అన్నారు. తెలంగాణ సమాజం ఎలక్షన్లు జరగవని ముందే ఊహించిందని, ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ నకిలీ జీవో ద్వారా ఎలక్షన్ నిర్వహిస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం ఇప్పటికే రెండు సంవత్సరాల కాలాన్నీ వృధా చేసిందని, తక్షణమే బీసీ సమాజానికి క్షమాపణలు చెప్పాలని అన్నారు. డ్రామాలు ఆపి ఎలా ముందుకు వెళితే ఎలక్షన్లు జరుగుతాయనేది ఆలోచన చేయాలని, రిజర్వేషన్ల పేరుతో బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని, ప్రజా కోర్టులో శిక్ష తప్పదని స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కాక తప్పదని హెచ్చరించారు.

# స్థానిక ఎన్నికలలో బిఎస్పీ సత్తచాటుతుంది

**బహుజన రాజ్యం సాధించే రోజు ఇంకెంతో దూరంలో లేదు**

**మాన్యవర్ కాన్షిరాం గారి 19వ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు: బిఎస్పీ స్టేట్ సెక్రటరీ జాడి రాజు**

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09(నమస్తే ఉదయం): బడుగు,బలహీన వర్గాల ప్రజలు ఎంతో కాలంగా కలలు కంటున్న బహుజన రాజ్యం సాధించే రోజు ఇంకెంతో దూరంలో లేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాడి రాజు ప్రకటించారు .బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరాం 19వ వర్ధంతి కార్యక్రమం జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ అధ్యక్షతన విజయ ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి జాడి రాజు పాల్గొని కాన్షిరాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్ల దేశంలో సామాజిక న్యాయం పూర్తిగా ప్రశ్నార్థకమైందని,కేవలం పేదలకు అన్యాయం జరుగుతున్నప్పుడు మాట్లాడే ఏకైక పార్టీ బీఎస్పీ మాత్రమే అన్నారు. సామాన్య ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు రావాలంటే,దళితులు, బీసీలు, మైనారిటీలు రాజకీయ అధికారాన్ని చేపట్టడం ఒక్కటే మార్గం.ఆ లక్ష్యంతోనే బీఎస్పీ ముందుకు సాగుతోందని,ప్రతి కార్యకర్తనూ బీఎస్పీ సైన్యంగా భావించి,త్యాగనిరతితో ఇంటింటికీ వెళ్లి పార్టీ సందేశాన్ని తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. తదనంతరం జిల్లా ఇంచార్జ్ జెరిపోతుల మల్లయ్య మాట్లాడుతూ బహుజన



రాజ్యం కోసం పార్టీని గ్రామ స్థాయి వరకు పటిష్టం చేస్తామన్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో బిఎస్పీ పోటీచేసిన అన్ని స్థానాలలో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన రాజు ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాండ్ర అఖిల్, జిల్లా కార్యదర్శి గువ్వల బిక్షపతి, జిల్లా ఈసి మెంబర్ తాండ్ర లావణ్య, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మబ్బు ఉదయ్, జనగామ నియోజకవర్గ అధ్యక్షురాలు గంధమల్ల నవనీత, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ అధ్యక్షులు జలగం ప్రవీణ్, పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఇదునూరి ప్రసాద్, పాలకుర్తి అసెంబ్లీ ఉపాధ్యక్షులు చింత గణేష్, స్టేషన్ ఘనపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గుర్రం కుమారస్వామి,సీనియర్ నాయకులు సోమరాపు ఉపేందర్, జంజాల అభిషేక్ జోషి, కుమారస్వామి, అర్జున్, జిల్లా లోని మూడు నియోజకవర్గాల నాయకులు,కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# చలో బస్ భవన్ నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు



బీ ఆర్ ఎస్ మైలార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్ ను అరెస్ట్ చేసిన పోలీసులు



పోలీస్ స్టేషన్ ఆవరణలో బీ ఆర్ ఎస్ నాయకులు

బుద్వేల్, అక్టోబరు 9 (నమస్తే ఉదయం) : అక్రమ అరెస్టులతో ప్రభుత్వాన్ని కొనసాగించలేరని, ఇందిరమ్మ పాలన అంటే ఆక్రమ అరెస్టులేనా అని బీఆర్ఎస్ మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గురువారం చలో బస్ భవన్ కు పిలుపునివ్వడంతో తెల్లవారు జామున‌నే ఆ పార్టీ నాయకులను రాజేంద్రనగర్ సర్కిల్ లో పోలీసులు అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ మైలార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్, నాయకులు గుమ్మడి కుమార్ లను మైలార్ దేవుపల్లి పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. యువత నాయకుడు అక్కెం రాఘవేందర్ యాదవ్ ను గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఎస్ వెంకటేశ్ మాట్లాడుతూ, ఉదయం 5 గంటలకే పోలీసులు ఇంటికీ వచ్చి అరెస్ట్ చేసి స్టేషన్ కు తీసుకువెళ్లారన్నారు. సరిగ్గా ప్యాన్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డామన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నిర్భంద పాలన కొనసాగిస్తున్నాడన్నారు. ప్రభుత్వంలో ప్రజా స్వామ్యానికి విలువలేకుండ పోయిందన్నారు. ఆరెస్ట్ అయిన వారిలో జగన్ ముదిరాజ్, సునీల్. మహేశ్, ఎడ్లకాడి సూర్యం, గోల్కొండ లేవీరాజ్ చంద్రశేఖర్, గౌతమ్, శేఖర్, నరేశ్, శ్రీకాంత్, ఈశ్వర్ లు ఉన్నారు.



అక్కెం రాఘవేందర్ యాదవ్ గృహ నిర్బంధం





చిక్కడపల్లి పోలీసు స్టేషన్ లో లక్ష్మీ రాజ్

**చలో బస్ భవన్‌కు బయలుదేరిన మైలార్ దేవుపల్లి బీఆర్ఎస్ నాయకురాలు లక్ష్మీరాజ్ అరెస్ట్ :**

చలో బస్ భవన్ కు బయలుదేరి వెళ్లిన మైలార్దేవుపల్లి బీఆర్ఎస్ నాయకురాలు లక్ష్మీరాజ్ ను నగరంలో పోలీసులు అరెస్ట్ చేసి నారాయణగూడ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక స్టేజీ కి అయితే రూ.5లు, రెండు స్టేజీలకు రూ.10 చొప్పున పెంచడం బాధాకరమన్నారు. ఆర్టీసీ బస్సు చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు.

# పరీక్షా పత్రాలను ఏఐ సహకారంతో దిద్దే గ్రేడ్ మీ ఏఐ అందుబాటులోకి

బుద్వేల్, అక్టోబరు 9 (నమస్తే ఉదయం): పాఠశాలల్లో విద్యార్థులు రాసే పరీక్షా పత్రాలను ఇక మీదట ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) సహకారంతో దిద్దే సాఫ్ట్వేర్ అందుబాటులోకి వచ్చింది. అ సాఫ్ట్వేర్ కు ఇండియన్ బిజినెస్ హెడ్ గా రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లి కి చెందిన ఎం. స్నేహిత్ కొనసాగుతున్నారు. పాఠశాలల్లో పరీక్ష పేపర్లు దిద్దాలంటే ఉపాధ్యాయులకు తలనొప్పిగా ఉండేది. ఎక్కువ సమయం పరీక్షా పేపర్లను దిద్దడానికి కేటాయించాల్సి వస్తుంది. నెల పరీక్షలు మొదలుకొని క్వార్టర్లీ, హాఫ్ ఇయర్లీ, వార్షిక పరీక్షలకు విద్యార్థులు రాసిన పేపర్లు దిద్దాలంటే ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం మార్కెట్ లోకి %ఃఃఃఃస్త్రతీుఃనవవవ.ఖఱ .ఃశీఎ% అందుబాటులోకి వచ్చింది. దీని ద్వారా తరగతి లో ఉండే 50 మంది విద్యార్థుల పరీక్షా పత్రాలను రెండు నుంచి ఐదు నిమిషాల లోపు దిద్ది మార్కులు ఇచ్చే విధంగా గ్రేడ్ మీ ఏఐ సాఫ్ట్ వేర్ పనిచేస్తుంది. పరీక్షా పత్రాలను దిద్ది మార్కులు వేయడమే కాకుండ, ఎక్కడ తప్పు జరిగింది. ఎలా సరిదిద్దుకోవాలో కూడా ఈ సాఫ్ట్వేర్ సూచిస్తుంది. దీని ద్వారా ఉపాధ్యాయులకు విద్యార్థుల పరీక్షా పత్రాలను దిద్దడానికి సులువైంది.

**శివరాంపల్లి శ్రీ గాయత్రీ హై స్కూల్ లో పైలట్ ప్రాజెక్టుగా అమలు :**

ప్రపంచ వ్యాప్తంగా అమలు లోకి వచ్చిన గ్రేడ్ మీ ఏఐ విదానాన్ని ఇండియా బిజినెస్ హెడ్ గా ఉన్న ఎం. స్నేహిత్ శివంపల్లిలోని శ్రీ గాయత్రి హై స్కూల్ లో గ్రేడ్ మీ ఏఐ ద్వారా పరీక్షా పేపర్లను దిద్దే కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టు గా ప్రారంభించారు. ఈ విధానం లో గ్రేడ్ మీ ఏఐ సాఫ్ట్వేర్ లో సభ్యత్వం తీసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత విద్యార్థులకు ఇచ్చిన పరీక్షా పత్రాన్ని ఫోటో తీసి అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత విద్యార్థులు రాసిన జవాబు పత్రాన్ని ఫోటో తీసి అప్ లోడ్ చేస్తే ఒకటి నుంచి రెండు నిమిషాలలోపు జవాబు పత్రాన్ని కరెక్షన్ చేసి మార్కులను ఇస్తుంది. దాంతో పాటు ఎక్కడ పొరపాటు జరిగింది. ఎలా సరిదిద్దుకోవాలో కూడా సూచిస్తుంది. ఈ విధానం చాలా బాగుందని శ్రీ గాయత్రి హై స్కూల్ కరస్పాండెంట్ ఎం. ప్రభాకరచారి తెలిపారు.

**తక్కువ ఖర్చుతో పరీక్ష పేపర్లను దిద్దవచ్చు : ఎం స్నేహిత్, గ్రేడ్ మీ ఏఐ సాఫ్ట్వేర్ ఇండియా బిజినెస్ హెడ్ :**

అమెరికాకు చెందిన ఉదయ్ మెహతా సారథ్యంలో ఆర్వాంచ్ అనే కంపెనీ పేరుతో గ్రేడ్ మీ ఏఐ సాఫ్ట్వేర్ ను అబివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఆ సాఫ్ట్వేర్ ద్వారా పరీక్షా పత్రాలను చాలా సులభంగా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో దిద్దవచ్చన్నారు. ప్రపంచ దేశాలలో ఈ విధానం అందుబాటులో ఉందన్నారు. ఇండియాలో కూడా గ్రేడ్ మీ ఏఐ ను విస్తరించడానికి కృషి జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు 9121415891 లో సంప్రదించవచ్చన్నారు.

# వ్యవసాయ పొలాల్లో నుండి 11 మంది బాలురు రక్షణ





మల్దకల్, అక్టోబర్ 9(నమస్తే ఉదయం)జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రెస్క్యూ ఆపరేషన్ లో భాగంగా మల్దకల్ మండలం పరిధిలో వ్యవసాయ పొలాలలో పనిచేస్తున్న 11 మంది బాల కార్మికులను డ్రాపౌట్స్ గా గుర్తించి, జడ్పీహెచ్ఎస్, కొండాపురం పాఠశాలలో 10 మంది డ్రాపౌట్స్ విద్యార్థులను తిరిగి చేర్పించారు. అలాగే ధరూర్ లోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లో ఒక బాలిక ను తిరిగి చేర్పించారు. అదే విధంగా కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ సభ్యులు విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ, బాలల హక్కులను పరిరక్షిస్తూ బాల కార్మిక నిరోధక చట్టం, ఉచిత, నిర్బంధిత విద్య హక్కు చట్టం - 2009, 6నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ప్రతి బాలబాలికకు ఉచిత మరియు నిర్బంధిత ప్రాథమిక విద్య హక్కుగా లభిస్తుంది. బావిభారత నిర్మాతలు మీరే అంటూ గుర్తు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో అందించబడుతున్న మధ్యాహ్న భోజనంలో ఆహార నాణ్యత, విద్యార్థులకు మెనూ ప్రకారం ఫాలో కావాలని తెలిపారు. తమ పరిసరాల్లో బాల కార్మికులను గమనించిన వారు తక్షణమే 1098 బాల హెల్ప్ లైన్ కు లేదా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు సమాచారం ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి. రాజేందర్, బి. శ్రీనివాసులు మరియు బాల రక్షక సిబ్బంది శివ, సరాగిణి పాల్గొన్నారు.



నామినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

## స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతిష్టమైన ఏర్పాట్లు

### కలెక్టర్ నారాయణరెడ్డి

### వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ఐటిసి పనులు పూర్తి చేయాలి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 9 (నమస్తే ఉదయం) కందుకూరు మండలంలోని పంజాగూడలోని ఏ టి సి ని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం పంజాగూడలో నూతనంగా నిర్మాణం చేయబడిన ఏటిసి బిల్డింగ్ ను భవనంలోని గదులను, మిషనరీ ఏర్పాటు చేసే హాల్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడున్న ఇంచార్జ్ ప్రిన్సిపల్ వి.లక్ష్మణ్ ను వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థులకు ఏ టి సి అందుబాటులో ఉండే విధంగా మిషనరీ, ఇతర పనులు పూర్తి చేసేటట్లు చూడాలని కలెక్టర్ ప్రిన్సిపల్ కు సూచించారు. ఏ టి సి బిల్డింగ్ పనులు 95 శాతం పూర్తయినాయని ఇంకా మిషనరీ రావాల్సి ఉందని ప్రిన్సిపల్ కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట కందుకూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మార్వో గోపాల్, ఏ టి సి సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కందుకూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో మండల/జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల నామినేషన్ కేంద్రాన్ని కలెక్టర్ సి.నారాయణరెడ్డి పరిశీలించి అక్కడ ఉన్న రిటర్నింగ్ అధికారులకు, సహాయ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.





పొగాకు రహిత సమాజం కోసం జిల్లా ర్యాలీలో పాల్గొన్న డిఎమ్ఎచ్ఓ డాక్టర్ మల్లికార్జున రావు

## పొగాకు రహిత సమాజం నిర్మించడమే మన ధ్యేయం

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. మల్లిఖార్జున రావు

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 09(నమస్తే ఉదయం): జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. మల్లిఖార్జున రావు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జిజిఎచ్) లోని ఎన్సిడి క్లినిక్ ను గురువారం సందర్శించి, సంబంధిత రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. తరువాత పొగాకు రహిత యువతా ప్రచారం( టొబాకో ఫ్రీ యూత్ కాంపెయిన్) అవగాహన కార్యక్రమం, ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ పొగాకు పదార్థాల వినియోగం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయి, కాబట్టి ప్రతి ఒక్కరూ పొగాకు పదార్థాలకు వద్దని చెప్పి ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ముందుకు సాగాలని సూచించారు. అలాగే,ఈ కార్యక్రమంను ఉద్దేశించి పలు సూచనలను చేసారు . జిల్లాలో కనీసం 30 ఐఈసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, పొగాకు వినియోగం వల్ల కలిగే హానికారక ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో 400 ల పాఠశాలలు/కళాశాలలు మరియు 30 గ్రామాలను "పొగాకు రహిత గ్రామాలు"గా ప్రకటించాలని లక్ష్యంగా పెట్టుకొన్నట్లు తెలిపారు. పొగాకు నియంత్రణ చట్టాల అమలును నిర్ధారించడానికి జిల్లాలో కనీసం 16 డ్రైవ్‌లు (ఎన్ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లు) నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో కనీసం ఒక శిక్షణ కార్యక్రమం నిర్వహించి, పాఠశాల ఉపాధ్యాయులు, మరియు ఫ్రంట్‌లైన్ వర్కర్లు వంటి వారికి పొగాకు నియంత్రణ చర్యలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి క్లినిక్ వైద్యాధికారి డాక్టర్ కీర్తన, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీ ఐ టీ యు నాయకులు

## ఈ నెల 26, 27వ తేదీలలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలు

బుద్వేల్, అక్టోబరు 9 (నమస్తే ఉదయం) : తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని, కార్యక్రమ ఆహ్వాన సంఘం ఛైర్మన్ పగడాల యాదయ్య అన్నారు. గురువారం కాటేదాన్ సీఐటీయు కార్యాలయంలో సీఐటీయు నాయకులు జె.రుద్రకుమార్ తో కలసి రాష్ట్ర మహా సభల వాల్ పోస్టర్ ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 26, 27వ తేదీలలో ఇబ్రహీంపట్నం టౌన్ లో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల రాష్ట్ర మహా సభ జరుగుతుందన్నారు. తెలంగాణ లో 54వేలకు పైగా కార్మికులు ఉన్నారని, వారి సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. పెరిగిన ధరలతో పోల్చితే గతంలో కేటాయించిన బడ్జెట్ సరిపోవడం లేదన్నారు. ఈ కార్యక్రమానికి మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు వై.స్వప్న, రంగారెడ్డి సీఐటీయు కార్యదర్శి ఎం. చంద్రమోహన్, గణేశ్, శీరిష, రాధ, పరమేశ్వరీ, అరుణ లు హాజరైనారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733